నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, తెలంగాణ
24 నవంబర్ 2025

ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కల్వకుర్తి, నవంబర్ 23 (నినాదం) : టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో కల్వకుర్తి స్వేరోస్ డివిజన్ కమిటీ, కల్వకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ యాత్ అధ్యక్షులు వట్టేపు కిశోర్ , స్వేరోస్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం, మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపిపి కొండూర్ గోవర్ధన్, మండల అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, నాయకులు కృష్ణ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు, స్వేరోస్ నాయకులకు తినిపించారు. ఆనంతరం రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి, 200 మందికి చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్ల పంపిణీ చేశారు.తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి ప్రవీణ్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ శివరాం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్వేరోస్ నాయకులు, స్వేరోస్ పౌండేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవు

ట్రాఫిక్ సిఐ ప్రశాంత్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : ఇష్టానుసారంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పౌరుల సౌకర్యాలను, ప్రజా స్థలాలను పరిరక్షించడమే లక్ష్యంగా ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలను తొలగించెందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ అన్నారు. శనివారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్ఎంసి సమన్వయంతో హెచ్ఎంటి స్వర్ణపురి రోడ్డు నుండి జేపీ నగర్ రోడ్డు వరకు ఇరువైపులా ట్రాఫిక్ సజావుగా సాగడానికి ఆటంకం కలిగించే ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ మాట్లాడుతూ పాదచారుల సౌకర్యంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఫుట్‌పాత్‌పై ఆక్రమణలను తొలగిస్తున్నట్లు తెలిపారు. ఫుట్‌పాత్‌లపై, రోడ్లపైగాని దుకాణాలు ఏర్పాటు చేయరాదని, ప్రజలు నడిచేందుకు ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారని, వాటిని ఆక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆక్రమణలకు పాల్పడింది ఎంతటివారైనా సహించేది లేదని, కూల్చివేతల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించిన ప్రదేశంలో తిరిగి ఎవరైనా డబ్బాలు ఏర్పాటు చేసిన నిర్మాణాలు చేసిన జరిమానాతో పాటు ఎలాంటి సమాచారం లేకుండానే తొలగిస్తామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహేశ్వర నవంబర్ 23 (నినాదం): రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన నిదురం అంజమ్మ ఈరోజు ఉదయం మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయం అందజేశారు. ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ గారు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న దృష్టికి తీసుకెళ్లగా ఆయన వారి కుటుంబానికి 3000/- రూపాయాలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీ సర్పంచ్ రాములు, పార్టీ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు చెన్నయ్య,ఉపాధ్యక్షులు కొమురయ్య,సంఘం మాజీ అధ్యక్షులు యాదయ్య,కటికేల శేఖర్ యాదవ్,గౌరవ అధ్యక్షులు శ్రీను,నిదురం అశోక్, ఆవులబాలకిష్టయ్య,అజయ్ యాదవ్,కృష్ణ,కృష్ణయ్య వారి కుటుంబ సభ్యులు చెన్నయ్య,అంజయ్య తదితరులు అభిమానులు పాల్గొన్నారు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన వెంకటేశ్వర స్వామి ఆలయం

అల్వాల్, నవంబర్ 23(నినాదం) : అల్వాల్ లోని అతి పురాతన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయము బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. ఈనెల25 నుండి 4 డిసెంబర్ వరకు బ్రహ్మోత్సవాలు జరిపించుటకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తామని ఆలయ చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, ఆలయ ఈవో వీరేశం లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

సేవలో క్రమశిక్షణ.. విలువల్లో నిబద్ధత

బాల్యవివాహాల నిర్మూళన, సైబర్ నేరాల నియంత్రణలో రావుల గిరిధర్ మార్గదర్శి

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం): సేవలో క్రమశిక్షణ, విలువల్లో నిబద్ధత, బాల్యవివాహాల నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మార్గదర్శి అని పలువురు వక్తలు కొనియాడారు. వనపర్తి జిల్లా ఎస్పీ బదిలీ నేపథ్యంలో రావుల గిరిధర్ సేవలను స్మరించుకుంటూ జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. తన పదవీకాలమంతా బాల్యవివాహాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, ప్రజా భద్రతాభివృద్ధి దిశగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు, సంస్కరణ చర్యలు, అవగాహన యత్నాలు చేపట్టి జిల్లాలో శాంతి భద్రతల బలోపేతానికి అహర్నిశం కృషి చేసినందుకు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొని ఎస్పీ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో, బాల్యవివాహాల నిర్మూలనలో, సైబర్ నేరాల నియంత్రణలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నాయకత్వం విశేషమైనదని చెప్పారు. ప్రజలకు దగ్గరగా ఉండే పోలీసింగ్ పద్ధతిని అమలులోకి తీసుకువచ్చి సేవలో సమగ్రత,నిబద్ధతకు కొత్త ప్రమాణాలు నెలకొల్పారని, జిల్లా మొత్తానికీ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ప్రజల తరఫున మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని కలెక్టర్ అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ నేల మీద అడుగుపెట్టిన తొలి క్షణం నుంచి ఈ జిల్లా నాకు విధి కంటే ఎక్కువగా ఒక కుటుంబం లాంటిది అయిందని, నన్ను ఆదరించి నమ్మి అండగా నిలిచిన జిల్లావాసులందరికీ నా హృదయపూర్వక ప్రణామాలని చెప్పారు. పోలీసింగ్ అనేది ఒక్కరితో సాధ్యపడే పని కాదు.. ప్రజల సహకారమే శాంతి సూత్రం, భద్రత తీరాన్ని నిర్మిస్తుందని, ఈ నేలపై గడిపిన ప్రతి క్షణం నా హృదయంలో ఒక జ్ఞాపకం, ప్రతి చిరునవ్వు, ప్రతి ఆశీర్వాదం నా జీవితంలో ఒక వెలుగు అని, నేడు నేను ఇక్కడి నుంచి ప్రయాణం మొదలు పెడుతున్నానని, వనపర్తి అనే చిన్న బిందువుకు ప్రేమతో నిలిచి ఉంటుందని అన్నారు. నన్ను ఇంతగా నమ్మిన ఈ జిల్లాకు మరింత శాంతి, మరింత ప్రగతి, మరింత గౌరవం జరగాలని నానా మనసారా కోరుకుంటానని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి బండి అపర్ణ, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మానగర్

- ఘనంగా యంత్ర, ప్రాణ ప్రతిష్ట వేడుక
- ప్రతిష్ట మహోత్సవానికి తరలివచ్చిన భక్తులు

కరీంనగర్, నవంబర్ 23(నినాదం): తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణలతో, హెూమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్తా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10గం 20నిముషాలకు నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హెూమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణంకిటకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

- విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటాం
- చెక్ డ్యామ్ మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తాం
- ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికీ తీసుకెళ్లిన ప్రణవ్

జమ్మికుంట, నవంబర్ 23 (నినాదం): జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల పరిమిల సొసైటీ చెక్ డ్యాం నష్టం వాటిల్లడం బాధాకరమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున శంభునిపల్లి పరిధిలోని చెక్ డ్యాంను ఆయన స్వయంగా వెళ్ళి పరిశీలించి,స్థానిక రైతులతో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగంగా ఉండే చెక్ డ్యాం నిర్మాణం ఇలా నష్టం వాటిల్లడం పట్ల పూర్తి స్థాయి నివేదిక రాగానే బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తా అని తెలపడం జరిగిందని,ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో మాట్లాడమని,ఆయన కూడా సంఘటన స్థలాన్ని పరిశీలిస్తారని అన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్,పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని,రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో సాకారమైన సొంతింటి కల

- ఇందిరమ్మ ఇంటినూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్..
- పేదల కనులలో ఆనందం చూడడమే మా లక్ష్యం
- నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్..

జమ్మికుంట, నవంబర్ 23 (నినాదం): ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గ్రామాల్లో ఏళ్లుగా సొంతింటి ని కట్టుకోవాలి అనే కోరిక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుస్తున్నమని,గృహప్రవేశ సమయంలో లబ్ధిదారులు భావోద్వేగానికి లోనవడం చూస్తే ఇంటి నిర్మాణ విషయంలో గత ప్రభుత్వం ఎలా నిర్లక్ష్యం వహించిందో అర్థం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో బాలగోని అరుంధతి-కృష్ణంరాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారు ప్రణవ్ కు ఘనస్వాగతం పలికారు.సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో ఇంటిలోకి ప్రవేశించారు.మా కలను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ఉత్సవాలలో జయ విద్యార్థుల ప్రతిభ

కోదాడ(నినాదం): నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బజ్జూరి నర్సిరెడ్డి స్మారక బాలోత్సవ్ 2025. 6వ అంతర పాఠశాల సాంస్కృతిక ఉత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా జరిగిన వివిధ పోటీలలో జయ పాఠశాల కోదాడ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి, వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి, సోలో డాన్స్ లో ద్వితీయ బహుమతి, చిత్ర లేఖనంలో తృతీయ బహుమతి సాధించారు.ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగిజ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. జయ విద్యార్థులు అంటే కేవలం ఐఐటీ కే పరిమితం కాదు అన్ని రంగాలలో రాణిస్తారని తమ ప్రతిభను ఇంతటితో ఆపకుండా భవిష్యత్తులో అనేక పోటీ పరీక్షల్లో రాణించాలని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

జమ్మికుంట నవంబర్ 23 (నినాదం): నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ హనుమకొండ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (ప్రాథమిక) పాఠశాలల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. హనుమకొండ లోని నెఫ్రాన్ కిడ్నీ సెంటర్, నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో యూరాలజిస్ట్, గోల్డ్ మెడల్ గ్రహీత డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ సమక్షంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరానికి పలు రకాల వైద్య నిపుణులు హాజరై అక్కడికి వచ్చిన ప్రజలను ఆరోగ్యశ్రీలో భాగంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కిడ్నీ ప్రోస్టేట్, మరియు అన్ని రకముల కిడ్నీ సంబంధ, మూత్ర సంబంధించిన అన్ని రకాల పరీక్షలను నిర్వహించారు. ప్రజలు మారుతున్న కాలానుగుణంగా ఆహార అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపాటి నిర్లక్ష్యంతోనే జబ్బుల బారిన పడుతున్నారని యూరాలజిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాంటి అవకాశాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. హుజరాబాద్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి చక్కని స్పందన లభించిందని వందకు పైగా మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా మూత్రపిండాలకు సంబంధించిన సమస్య ఉన్న ఎలాంటి జబ్బు ఉన్న తమ నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ ను, నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించి ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందవచ్చునని డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆసుపత్రుల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సిసితో విద్యార్థులలో క్రమశిక్షణ

వైస్. ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి

సూర్యాపేట ప్రతినిధి. నవంబర్ 23 (నినాదం) : ఎన్ సి సి తో విద్యార్థులలో క్రమశిక్షణ ఏర్పడుతుందని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి అన్నారు .ఆదివారం ఎన్ సి సి దినోత్సవం సందర్భంగా ఎన్ సి సి జెండాను ఎగురవేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దేశభక్తి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునే అవకాశం కేవలం ఎన్ సి సి తోనే సాధ్యమవుతుందని తెలిపారు. 1948వ సంవత్సరంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నవంబర్ చివరి ఆదివారం రోజున ఎన్సిసి యూనిట్ కార్యక్రమానికి అధ్యక్షత వహించడంతో ప్రతి సంవత్సరం నవంబర్ చివరి ఆదివారం రోజున ఎన్ సి సి దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్ సి సి పాత్ర కీలకమని సూచించారు. అనంతరం విద్యార్థులు కళాశాలలో మొక్కలను నాటి పట్టణంలోని కర్నూల్ సంతోష్ బాబు విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ర్యాలీ తీశారు ఈ కార్యక్రమంలో ఎన్ సిసి కోఆర్డినేటర్ నాగు నాయక్ కెడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ పాఠశాలలో అన్నదానం

మిర్యాలగూడ నవంబర్ 23 (నినాదం): బహుజన ముద్దుబిడ్డ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అవంతిపురంలోని దివ్యంగుల ఆశ్రమ పాఠశాల లో అన్నదానం చేశారు.అమరవరపు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోకేక్ కోసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నంద, ఆనంద్, సుధీర్, గోవర్ధన్, సుదర్శన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 24
నవంబర్ 2025

కుర్మేడులో ఇందిరమ్మ చీరల పంపిణీ

చింతపల్లి, నవంబర్ 23 (నినాదం) మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. కుర్మేడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ నాయకుడు ఉప్పు శ్రీశైలం, రాటకొండ నరేంద్ర ప్రసాద్‌లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ బజార్, తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ నవంబర్ 23 (నినాదం) ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. హిందూ వాహిణి ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని టూ టౌన్ స్టేషన్ ఎదుట ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ పతిష్ఠకి భూమి పూజ చేసి మాట్లాడుతూ హిందూ బంధువులు శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతూ తన వంతు సహయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ బంటు జనార్ధన్ మాట్లాడుతూ హిందూ బంధువులందరూ భారతదేశ చరిత్రను గత అనుభవాలను తెలుసుకొని ఐక్యమత్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమం లో నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన రామకృష్ణ వి హెచ్ పీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి ఉమాకార్ రెడ్డి, సహ ప్రముఖ్ చెరుపల్లి కరుణాకర్, వనం మదన్, రేపాల పురుషోత్తం రెడ్డి, సుదాకర్ సాదినేని శ్రీనివాసరావు, మహేష్ మధు తదితరులు పాల్గన్నారు.

జీవో 46 ప్రతులు చించి బిసిల నిరసన

మిర్యాలగూడ నవంబర్ 23 (నినాదం) : తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 46 ప్రతులని చించి నిరసన తెలిపారు. ఆదివారం రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షు లు గుండెబోయిన నాగేశ్వ రావు యాదవ్ లు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, పాత పద్ధతిలో 23శాతం రిజర్వేషన్స్ కేటాయించడం బీసీలను మోసంచేయడమేనన్నారు. ఎన్నికలసందర్భంగా ఉదయపూర్, కామారెడ్డి సభలో డిక్లరేషన్ చేసి మోసగించిన కాంగ్రెస్ కనీసం పార్లమెంట్ సమావేశల వరకు ఆగకుండా ఎన్నికలకు వెళ్తున్న పార్టీ అభ్యర్థులని రాబోయే ఎన్నికల్లో ఓట్ల ద్వారా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామాజికవేత్త జాడి రాజు, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, వడ్డెర సంఘం నాయకులు వద్దిరాజ్ రాజ్ కుమార్, బంటు సైదులు ముదిరాజ్,నక్క యాదగిరి, దాసరి వంశీ, మండల నాగరాజు,బన్నీ రవిచందర్,దోనేటి నాగయ్య, నాగార్జున్,ఇమ్రాన్ తదితరులుపాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకు శుభాకాంక్షల వెల్లువ

కరీంనగర్, నవంబర్ 23 (నినా దం): జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ఆదివారం రోజున జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఎన్ఎస్ యు.ఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతగా పనిచేసిన మేడిపల్లి సత్యం అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది, ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాకుండా నియోజకవర్గ కార్యకర్తల కష్టసుఖాలను పంచుకోవడంలో ముందుంటున్నాడు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరి ఆశీస్సులతో ఈరోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ఆయన వెంట డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నూనె గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, కోల ప్రభాకర్, బైరిశెట్టి సంపత్, కుంబాల రాజకుమార్, దొంతి గోపి తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ రావుల

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23 (నినాదం) : పెబ్బేరు మండలం యాపర్ల గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణా రెడ్డి నాకు ఆప్తుడని, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశారని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని అన్నారు.రావుల వెంట వనం రాములు, కర్రిస్వామి, ఎద్దుల సాయికుమార్, రాజశేఖర్, దిలీప్ రెడ్డి, డాక్టర్ ఆనంద్, అలిపీరు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చేస్తాం ఆశీర్వదించండి : మౌనిక సమ్మయ్య

మల్లర్ నవంబర్ 23 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్లర్ మండలం అభివృద్ధి చేస్త ఆశీర్వదించండి. ఆన్సనపల్లి గ్రామానికి చెందిన బానోత్ మౌనిక సమ్మయ్య నిరుపేద కుటుంబలో పుట్టిన వ్యకిగా అందరి ప్రజల అభిమానాలు పొందిన వ్యక్తిగా మంచి ఆదరణ పొందరూ గ్రామం లో సర్పంచ్ గా గెలిపించండి గ్రామం లో ఉన్న అన్ని సమస్యలకు భూ సమస్య లను డ్రైనేజీ వ్యవస్థ మరియు అన్ని గల్లీలో బిటి రోడ్లు మంచి నీరు పంట పొలాలకు వెళ్లే దారులను అన్నిటిని చేపిస్తా అని హామీ ఇస్తూ యువతకు ఉద్యోగం ఉపాధి కల్పిస్తూ హనుమాన్ ఆలయాన్ని అభివృద్ధి చేస్తా అని మాట ఇస్తున్నాను నిరుపేద బిడ్డ నైనా నన్ను ఆశీర్వదించండి.

గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

నిర్మల్ ప్రతినిధి,(మామడ)నవంబర్ 23.(నినాదం): మామడ మండల కేంద్రంలో గంగ పుత్ర సంఘ భవన కళ్యాణ మండప (షెడ్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమిపూజ చేసారు. కళ్యాణ మండపం పూర్తి నిర్మాణానికి అదనపు నిధులు త్వరలో మంజూరు చేసి పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంఘ సభ్యులు ఎమ్మెల్యే కు శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపు రెడ్డి,ముత్యం రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నవీన్, గోవర్ధన్ రెడ్డి, రమణ, సూరి, భాస్కర్, వెంకటేశ్వర్ రావ్, శ్రీను, మల్లయ్య, రాజు, ఆశన్న, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

మిర్యాలగూడ, నవంబర్ 23 (నినాదం): మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో సర్పంచుల రిజర్వేషన్లకు సంబంధించి పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఎన్నికల నిబంధనల కు అనుగుణంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అధ్యక్షతన ఆదివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. సర్పంచ్ ల రిజర్వేషన్లు అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో వీడియో నిఘా నడుమ రెవెన్యూ, పంచాయతీ అధికారుల సమక్షంలో డ్రా పద్ధతి నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో 13 గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. బాల్నెం పల్లి(ఎస్టీ మహిళ), మొల్కచెర్ల (ఎస్టీ మహిళ), ముదిమాణిక్యం(ఎస్టీ జనరల్), నడిగడ్డ (ఎస్టీ జనరల్), కొత్తనందికొండ (ఎస్టీ మహిళ), ఉల్సాయిపాలెం (ఎస్టీ జనరల్), అడవిదేవులపల్లి జనరల్, చాంప్లా తండా (జనరల్ మహిళ), చిట్యాల (జనరల్), గోన్యాతండా (జనరల్), జిలకరకుంటతండా (జనరల్ మహిళ), బంగారికుంటతండా(జనరల్, నల్లమెట్ల తండా (జనరల్ మహిళ), దామరచర్లలి మండల వ్యాప్తంగా 35 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల ఖరారు. రాజగట్టు (ఎస్సీ జనరల్), తాళ్లవీరప్పగూడెం(ఎస్సీ జనరల్), తెట్టెకుంట (ఎస్సీ మహిళ), వాడపల్లి (ఎస్సీ మహిళ), బెట్టెతండా (ఎస్టీ జనరల్), బొల్లిగుట్టతండా (ఎస్టీజనరల్), కల్లెపల్లి (ఎస్టీ మహిళ), కేశవాపురం (ఎస్టీ జనరల్), కేజేరెడ్డి కాలనీ (ఎస్టీ జనరల్), లావూరి భీక్యా తండా (ఎస్టీ మహిళ), మంగళదుబ్బ తండా (ఎస్టీ మహిళ), నర్సాపురం (ఎస్టీ మహిళ), పుట్టగడ్డతండా (ఎస్టీ మహిళ), రాళ్లవాగుతండా (ఎస్టీ జనరల్), శాంతి నగర్ (ఎస్టీ జనరల్), తిమ్మాపురం (ఎస్టీ జనరల్), వీర్లపాలెం (ఎస్టీ మహిళ), వాచ్యాతండా (ఎస్టీ మహిళ), బాలాజీ నగర్‌ండా (జనరల్ మహిళ), బాండావ తండా (జనరల్), బొత్తల పాలెం (జనరల్), దామరచర్ల (జనరల్ మహిళ), దిలావర్పూర్ (జనర ల్), గోన్యాతండా (జనరల్ మహిళ), జైత్రాంతండా (జనరల్), కొండ్రపోల్ (జనరల్ మహిళ), మానండా (జనరల్), నూనావతండా(జనరల్ మహిళ), తూర్పు తండా (జనరల్ మహిళ), గాంధీనగర్ (జనరల్ మహిళ), ఇర్కిగూడెం (జనరల్), కేతావతండా (జనరల్), కొత్తపేట తండా (జనరల్), పార్లూనాయక్కండా (జనరల్ మహిళ).లిమిర్యాలగూడలి మండలంలో 46 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. దొండవారిగూడెం (బీసీ జనరల్), రాయినిపాలెం (బీసీ జనరల్), శ్రీనివాస్ నగర్ (బీసీ మహిళ), ఆలగడప (ఎస్సీ మహిళ), చిల్లాపురం (ఎస్సీ జనరల్), గోగువారిగూడెం(ఎస్సీ మహిళ), సుబ్బారెడ్డి గూడెం(ఎస్సీ జనరల్), తడకమళ్ల (ఎస్సీ జనరల్), తక్కెళ్లపల్లి (ఎస్సీ మహిళ), వెంకటాద్రిపాలెం (ఎస్సీ మహిళ), జప్తివీరప్పగూడెం (ఎస్సీ జనరల్),భల్లునాయక్‌ండా (ఎస్టీ మహిళ), బోట్యానాయక్‌ండా (ఎస్టీ జనరల్), చింతపల్లి(ఎస్టీ జనరల్), హట్యాతండా (ఎస్టీ మహిళ), ఐలాపురం (ఎస్టీ జనరల్), జంకుతండా (ఎస్టీ మహిళ), జటావతండా (ఎస్టీ మహిళ), కాల్వపల్లి తండా (ఎస్టీ మహిళ), కిష్టాపురం (ఎస్టీ మహిళ), కొత్తపేట (ఎస్టీ మహిళ), కుంటకింది తండా (ఎస్టీ జనరల్), కూర్యాతండా (ఎస్టీ మహిళ), లావూరి తండా(ఎస్టీ జనరల్), సీత్యాతండా (ఎస్టీ జనరల్), వాటర్యాంక్‌ండా (ఎస్టీ మహిళ), అన్నారం (జనరల్ మహిళ), అవంతీపురం (జనరల్ మహిళ), బాదలాపురం (జనరల్ మహిళ), ధీరావతీండా (జనరల్ మహిళ), గూడూరు (జనరల్),జాలుబావితండా, జేత్రాతండా (జనరల్ మహిళ), కాల్వపల్లి (జనరల్ మహిళ), కొత్తగూడెం (జనరల్), లక్ష్మీపురం (జనరల్), సామ్యగానితండా (జనరల్), తుంగపాడు (జనరల్), ఉట్లపల్లి (జనరల్),భాగ్యగోపనముద్రంతండా (జనరల్ మహిళ), దుబ్బతండా (జనరల్), ముల్కలకాల్వ (జనరల్ మహిళ), రుద్రారం (జనరల్ మహిళ), తక్కెళ్లపాడు (జనరల్), టీక్యాతండా (జనరల్ మహిళ), యాద్గార్పల్లి (జనరల్).లివేములపల్లిలి మండల వ్యాప్తంగా 12 గ్రామపంచాయతీల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి కామేపల్లి (బీసీ జనరల్), రావులపెంట (బీసీ జనరల్), సల్కునూరు (బీసీ జనరల్), మొల్కపట్నం (ఎస్సీ మహిళ), శెట్టిపాలెం (ఎస్సీ జనరల్), వేములపల్లి(ఎస్సీ మహిళ), ఆమనగల్లు (జనరల్),తిమ్మారెడ్డిగూడెం(జనరల్), అన్నవరెడ్డిగూడెం(జనరల్ మహిళ),బుగ్గబావిగూడెం(జనరల్ మహిళ), లక్ష్మీదేవిగూడెం(జనరల్), మంగాపురం (జనరల్ మహిళ) లిమాడ్గులపల్లిలి మండల వ్యాప్తంగా 28 గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి బొమ్మకల్ (బీసీ మహిళ) ధర్మాపురం (బీసీ జనరల్), గండ్రవానిగూడెం(బీసీ మహిళ), గారకుంటపాలెం (బీసీ జనరల్), మాడ్గులపల్లి (బీసీ జనరల్), పామ్లపాడు(బీసీ జనరల్), తోపుచర్ల (బీసీ మహిళ), భీమనపల్లి (ఎస్సీ జనరల్), గుర్రప్పగూడెం (ఎస్సీ జనరల్), కల్వలపాలెం (ఎస్సీ మహిళ), కుక్కడం (ఎస్సీ మహిళ), అభంగాపురం (ఎస్టీ జనరల్), గజలాపురం (ఎస్టీ జనరల్), ఇందుగుల (ఎస్టీ మహిళ), చెర్వుపల్లి (జనరల్), ఇసుకబావి గూడెం(జనరల్ మహిళ), కేశవాపురం (జనరల్ మహిళ),మంచనపల్లి (జనరల్),సీత్యాతండా(జనరల్ మహిళ), నారాయణవరం(జనరల్), పూసలపాడు (జనరల్), పోరెడ్డి గూడెం(జనరల్ మహిళ) రిజర్వేషన్లు ఖరారైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఏపో శ్రీనివాస్ శర్మ, తహసీలార్లు జవహర్‌లాల్, శ్రీరాములు సురేష్ కుమార్ డీఎల్ పి ఓ.రాఘవా, సీనియర్ అసిస్టెంట్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలకు ఆనందం

నూతనకల్ నవంబర్ 23 (నినాదం): మహిళల ఆర్థిక అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేడిఆర్ ఫంక్షన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కార్ అనేక పథకాలను అమలు చేస్తుందని.ఆడబిడ్డల శ్రేయస్సు కోసం ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిందని రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ క్యాంటీన్లు,మీసేవ కేంద్రాల బలోపేతం,బస్సు కొనుగోలుకు లోన్లు,సోలార్ కేంద్రాల ఏర్పాటు, వడ్డ కొనుగోలు సెంటర్ల అప్పగింత, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సభ్యులకు రూ.70కోట్లు బ్యాంకు లోన్ల వంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొని మహిళల అభ్యున్నతికి తోడ్పటునందిస్తోందిగీయన్ని కాంగ్రెస్ సర్కార్ తోనే సాధ్యమవుతుందని ఇక్కడ వచ్చిన ఆడబిడ్డ కళ్ళల్లో ఆనందం చూస్తుంటే నా తోబుట్టు అక్క కళ్ళల్లో ఆనందం చూస్తున్నంత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,ఎమ్మార్వో శ్రీనివాస రావు,ఎంపీడీవో సునీత, నాగరాజు, అశోక్, కృష్ణప్రశాంత్, అంజయ్య,కృష్ణ నాయక్,సజ్జన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ

కోదాడ (నినాదం): ఆగ్రో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని కోదాడ పట్టణంలోని రెడ్ చిల్లి హోటల్లో నిర్వహించారు. అధ్యక్షుడు గా శ్రీనివాసులు నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ పాషా మరియు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు యరమాది దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు చింతకుంట రామకృష్ణారెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి కోశాధికారి మెట్టెల సురేష్ , గంగిరెడ్డి అశోక్ రెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

చింతపల్లి ,నవంబర్ 23(నినాదం): మండల కేంద్రంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలను మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టిపియూఎస్ మండల అధ్యక్షుడిగా వేణుగోపాల్ ఎన్నిక

చింతపల్లి, నవంబర్ 24 (నినాదం): తెలంగాణ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం దేవరకొండ డివిజన్ కార్యనిర్వాహక సభ్యుల సమావేశం దేవరకొండలో జరిగింది. ఈ సమావేశంలో చింతపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా సొనగంటి వేణుగోపాల్ , ప్రధాన కార్యదర్శిగా శివకోటి కిరణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి , జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరాములు , ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ , ఎన్నికల పరిశీలకులుగా పులిమామిడి దామోదర్ రెడ్డి , డివిజన్ ఇంచార్జ్ కల్లాల సంతోష్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని నూతనబాధ్యులకు శుభాకాంక్షలు అందజేశారు.

నిరాశ్రయులైన వృద్ధురాలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

కోరుట్ల, నవంబర్ 23 (నినాదం): నిరాశ్రయురాలైన వృద్ధ రాలి అంత్యక్రియలకు కోరుట్ల లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన ఆడెపు భూదేవి అనే వృద్ధురాలు కన్నుమూసింది. కోరుట్ల లయన్స్ క్లబ్ సభ్యులు స్పందించి అంత్యక్రియల చేసి ఓదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్, కోశాధికారి నల్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ పుప్పాల ప్రభాకర్, అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, వనపర్తి చంద్రం, నరేంద్రా, భూషణ్, పిడుగు గుణాకర్ రెడ్డి, బైరి విజయ్ కుమా ర్, చౌకి రమేష్, బెజ్జంకి శ్రీనివాస రావు,మంచాల జగన్, కుందారపు మహేందర్, స్వరాజ్, గంగుల రాజశేఖర్,కె.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 23 (నినాదం) : జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సార్వత్రిక అధ్యయన కేంద్రంలో ఆదివారం సార్వత్రిక విశ్వవిద్యాలయ డైరెక్టర్ వై .వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థు లు సులభ పద్ధతిలో ఉత్తీర్ణత సాధించే విధంగా మెలుకువలను బోధించారు. రెగ్యులర్ డిగ్రీ అందుబాటులో లేని ప్రతి విద్యార్థి ఓపెన్ డిగ్రీ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎన్ఎసిఆర్ శాస్త్రి, ఇంచార్జి ప్రసాద్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి

చీరల పంపిణీ ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల ప్రతినిధి నవంబర్ 24 నినాదం: మహిళా ఉన్నతి –తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని కలెక్టరేట్ లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, వయో వృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటి శ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు. పండగ వాతావరణం లో జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంతకం ఆరు గ్యారంటీ లో భాగంగా మహాలక్ష్మి పథకం అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్ లు, అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా పాఠశాల పర్యవేక్షణ మరియు మరమ్మతులు, స్కూల్ యూనిఫామ్ లు కుట్టడం, మహిళా శక్తి బజార్ లు మహిళకోసం అమలు చేస్తున్నామని ప్రతి జిల్లాలో మహిళలకు శిక్షణ మరియు నైపుణ్యత కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం ప్రారంభించి పూర్తిచేసుకోబోతు న్నామని తెలిపారు. ఒక అన్న చెల్లెకు అందించే కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రభు త్వం రాబోవు కాలంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికై అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ చీరల కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ సందర్భం గా మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మట్లాడుతూ ఉక్కు మహిళా, భారత మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరల ప్రారంభిచడం ఆనందంగా ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ద్వారా అందిస్తున్న చీరలు అర్హులైన ప్రతి మహిళలకు అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జిల్లా లో ఆదివారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు.జిల్లాలో మొత్తం మహిళా సంఘాలు 15,244 ఉండగా అర్హులైన మహిళా సంఘ సభ్యులు 1,77,055 లతో కలుపుకొని తో అర్హులైన మహిళలు మొత్తం 2,35,439 మంది ఉన్నారు.జిల్లాకు ఇప్పటివరకు 1,89,715 చీరలు రాగా ఈరోజు సాయంత్రం వరకు 45,724 జిల్లాకు చేరతా యని తెలిపారు.నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా, మండల మరియు గ్రామ మహిళా సమూహ్యులు సెర్ప్ సిబ్బం దిని సమన్వయం చేసుకోని తగు ప్రోటోకాల్ పాటిస్తూ పండగ వాతావరణంలో ఈ చీరల పంపిణీ కార్యక్ర

లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు

కోదాడ(నినాదం): కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామపంచాయతీ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. ఆదివారం ఆయా మండలాలలోని ఎంపీడీవో కార్యాలయాలలో
అధికారులు వార్డు మెంబర్ స్థానాలకు లాటరీ పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేయగా కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణ సమక్షంలో గ్రామ సర్పంచుల రిజర్వేషన్లు డ్రా పద్ధతిలో ఖరారు చేసారు.

మండలాల వారిగా సర్పంచుల రిజర్వేషన్ లిస్ట్..

అనంతగిరి మండలం ...

అనంతగిరి (ఎస్సీ జనరల్),అమీనాబాద్ (జనరల్ మహిళ), బొజ్జ గూడెం తండా (జనరల్ మహిళ),చనుపల్లి జనరల్(జనరల్),కొత్త గోల్ తండా జనరల్(జనరల్), గోండ్రియాల (ఎస్సీ జనరల్),ఖానాపురం (బీసీ జనరల్), కిష్టపురంజనరల్(జనరల్), కొత్తగూడెం (ఎస్టి జనరల్),లక్కవరం (జనరల్ మహిళ), మొగ లాయికోట (జనరల్ మహిళ),పాలవరం జనరల్(జనరల్), శాంతినగర్ (బిసి మహిళ,) త్రిపురవరం (ఎస్సీ మహిళ), వాయిల సింగారం (ఎస్సీ జనరల్),వసంతాపురం (ఎస్టి మహిళ), ,వెంకట్రామపురం జనరల్(జనరల్),అజ్మీర తండా ఎస్ టి మహిళ,పాత గోల్ తండా (ఎస్టి జనరల్),పాలవరం తండా (ఎస్టి జనరల్)

చిలుకూరు మండలం రిజర్వేషన్ లు ...

బేతవోలు బిసి (జనరల్),చిలుకూరు (జనరల్ మహిళ), సీతారాంపురం (బిసి మహిళ),నారాయణ పురం (బిసి మహిళ),సీతల తండా (జనరల్,),దూదియా తండా(జనరల్ మహిళ),జానకి నగర్ తండా (జనరల్ మహిళ),కట్టకొమ్ము గూడెం (జనరల్),ఆర్లగూడెం (జనరల్),రామచంద్ర నగర్ (జనరల్), కొండాపురం(ఎస్సీ జనరల్),మాధవ గూడెం బీసీ (

జనరల్),పోలేని గూడెం(జనరల్,) చెన్నారి గూడెం(ఎస్సీ జనరల్),ఆచార్యల గూడెం (ఎస్సీ మహిళ)

మునగాల మండలం రిజర్వేషన్లు...

రేపాల(బిసి జనరల్),సీతానగరం.(ఎస్టిజనరల్), నరసింహులగూడెం... (బిసిజనరల్), జగన్నాధపురం, (బిసిమహిళ), విజయరాఘవాపురం (జనరల్), మాధవరం.(జనరల్),నేలమర్రి (ఎస్సీ జనరల్), వెంకట్రాంపురం.(ఎస్సీ జనరల్), ఈదులవాగు తండా...,.తాడువాయి. బిసి(మహిళ), కలుకోవ. బిసి జనరల్, నారాయణగూడెం..(ఎస్సీ జనరల్),మునగాల...(జనరల్ మహిళ), తిమ్మారెడ్డిగూడెం. (ఎస్సీమహిళ),గణపవరం (జనరల్),కృష్ణానగర్...(జనరల్ మహిళ),ఆకుపాముల...(జనరల్..మహిళ),.కోదండరామాపురం.. (జనరల్ మహిళ), నరసింహపురం... (బీసీ జనరల్), బరఖత్ గూడెం.. జనరల్ మహిళ), ముకుందాపురం.. (ఎస్సీ మహిళా), కొక్కిరేణి... (బిసి...జనరల్)...

నడిగూడెం సర్పంచ్ రిజర్వేషన్లు...

కాగిత రామచంద్రపురం (బీసీ మహిళ), కరివిరాల (బీసీ జనరల్),కేశవాపురం(జనరల్),గోపాలపురం (ఓసి జనరల్) బృందావనపురం (ఎస్సీ మహిళ), నడిగూడెం (ఎస్సీ జనరల్), నారాయణ గూడెం (జనరల్ మహిళ), సిరిపురం (జనరల్) వల్లాపురం(బీసీ మహిళ). చాకిరాల (జనరల్ మహిళ.) శ్రీరంగాపురం (జనరల్ మహిళ) . రత్నవరం (ఎస్సీ జనరల్). తెల్లబెల్లి(ఎస్సి మహిళ) రామాపురం (జనరల్) ఈకే పేట(బీసీ జనరల్) ఈకే పేట తండ(జనరల్ మహిళ)..

మోతె మండలం రిజర్వేషన్లు.....

. అన్నారిగుడెం (ఎస్సీ మహిళ.),బొడబండ్ల గూడెం (జనరల్ మహిళా), ఉర్లుగొండ (జనరల్),కర్కాయలగుడెం (ఎస్సీ మహిళ). విబలాపురం (జనరల్ మహిళా),మమిల్లగుడెం (జనరల్ మహిళా),తుమ్మలపల్లి (జనరల్ మహిళా), కొత్తగూడెం (జనరల్),రాఘవపురం(జనరల్ మహిళ).రాఘవపురం ఎక్స్ రోడ్ (జనరల్),నామవరం (ఎస్సీ జనరల్), భిక్య తండా (ఎస్టి జనరల్),మోతె (ఎస్సీ మహిళ).,బల్లుతండా (ఎస్టి జనరల్),లాల్ తండా (జనరల్).. సిరికొండ (ఎస్సీ జనరల్). . రావిపహడ్ (బిసి జనరల్). అప్పన్నగుడెం (ఎస్సీ జనరల్.). బుర్కచర్ల (ఎస్టి మహిళ). గోల్ తండా – (ఎస్టి మహిళ).. సర్వారం (ఎస్టీ జనరల్). కూడలి (ఎస్టి జనరల్). రావికుంట తండా (జనరల్.) నరసింహాపురం (ఎస్టి మహిళ) తుమ్మగుడెం (బిసి మహిళ). నేరడవాయి (జనరల్).. గోపతండ (జనరల్) ,రాంపురం తండా (జనరల్ మహిళ),హుస్సేనబాద్ (బిసి జనరల్)లను కేటాయించారు. గ్రామపంచాయతీల వారిగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాలలో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంది. ఆశావహులు ఆయా పార్టీల నుండి తమకు మద్దతు లభించేలా . పావులు కదుపుతున్నారు..

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ అభినందన

సభకు హాజరైన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 23.(నినాదం): నిర్మల్ పట్టణంలో ఇటీవల ఎన్నికైన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యుల అభినందన సభకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సంఘ సభ్యులు ఎమ్మెల్యే కు బుధవార్ పేట్ చౌరస్తా నుండి నాయుడివాడ వరకు బైక్ ర్యాలితో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సంఘ సభ్యులు తెలిపిన సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సంఘ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఆమెడ శ్రీధర్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నాయకులు మేడిసెమ్మ రాజు, జిల్లా బి జె వై ఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, తాజామాజీ కౌన్సిలర్ సాదం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్ తో పాటు ఆర్యవశ్య సంఘ నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు ఇవే

భీమదేవరపల్లి నవంబర్ 23 (నినాదం) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలో సర్పంచ్ రిజర్వేషన్లను మండల ఎన్నికల అధికారీ ప్రకటించారు. గ్రామాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీతో పాటు మహిళా రిజర్వేషన్ మరియు సాధారణ కేటగిరీలను స్పష్టంగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రకటనకు గ్రామాల వద్ద విశేష ప్రతిస్పందన లభిస్తోంది. మండలంలో ఎస్సీ రిజర్వేషన్ కింద గట్లనర్సింగపూర్ (ఎస్సీ జనరల్), కొత్తకొండ (ఎస్సీ మహిళా), కొత్తపల్లి (ఎస్సీ జనరల్), రాంనగర్ (ఎస్సీ జనరల్), వంగర (ఎస్సీ మహిళా) గ్రామాలు ఉన్నాయి. ఎస్టీ రిజర్వేషన్ కింద చంటయ్యపల్లి (ఎస్టీ మహిళా), వీరభద్రనగర్ (ఎస్టీ జనరల్)ను నిర్ణయించారు. బీసీ రిజర్వేషన్ లో బొల్లానపల్లి (బీసీ మహిళా), కొప్పూర్ (బీసీ జనరల్), మాణిక్యపూర్ (బీసీ మహిళా), రసులపల్లి (బీసీ జనరల్), సాయినగర్ (బీసీ జనరల్) గ్రామాలు ఉన్నాయి. అన్‌రిజర్వుడ్ / సాధారణ కేటగిరీలో భీమదేవరపల్లి, ధర్మారం, ఎర్రబెల్లి, గాంధీనగర్, గొల్లపల్లి, మల్కానూర్, విశ్వనాథకాలనీ గ్రామాలు ఉన్నాయి. మహిళా రిజర్వేషన్ కింద మల్లారం, ముస్తాపూర్, ముత్తారం, రంగయ్యపల్లి, రత్నగిరి, వీర్లగడ్డ తండా గ్రామాలు ఉన్నాయి. గ్రామాల వారీగా రిజర్వేషన్ ప్రకటన రావడంతో సర్పంచ్ అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ అవగాహన కార్యక్రమం

కాగజ్ నగర్ నవంబర్ 23(నినాదం) : కాగజ్ నగర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మార్వాడి యువ మంచ్ సహకారంతో కాగజ్ నగర్ పట్టణంలో ని బస్ స్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ అవగాహన శిబిరం నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ అవగాహన శిబిరము ప్రతి ఆదివారము ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు ఈ సదవకాశాన్ని సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు, ఈ కార్యక్రమం లో లయన్ క్లబ్ అధ్యక్షులు రతన్ గేన్ శాంతి కుమార్ కార్యదర్శి అరుణ్ లోయ కోశాధికారి రవి వర్మ, డా.భాను ప్రకాష్, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లారంలో ఘనంగా సత్యసాయి

బాబా జయంతి వేడుకలు

మల్హర్ నవంబర్ 23 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో ఆదివారం పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మల్లారం లో శివ పంచాయతన సహిత భక్తాంజనేయస్వామి ఆలయంలో సత్యసాయి బాబా చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాల వేసి ఘనంగా భజన పాటలతో మారుమోగింది. కార్యక్రమంలో అందే భాస్కర్ చారి, లింగన్నపేట శ్రీనివాస్ చారి, లింగన్నపేట శేఖర్ చారి, లింగన్నపేట శ్రీనాథ్ చారి, అకోజు శ్రీనివాస్ చారి, జలిగపు హరీష్, జలిగపు సాయినాథ్ , భక్తులు ,తదితరులు పాల్గొన్నారు.

మంథని మాజీ ఎమ్మెల్యే సమక్షంలో

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మల్హర్ నవంబర్ 23 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఆస్ సాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సజ్జల తిరుపతి, శనిగరపు రాజు, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తుల అరెస్టు

నల్గొండ, నవంబర్ 23 (నినాదం): పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాల గూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వారు చెప్పిన వివరాల ప్రకారం శనివారం రాత్రి అందాజా 22.15 గంటల సమయంలో మిర్యాలగూడ లోని గణేష్ నగర్ లోని ఒక ఇంటి వద్ద కొంతమంది పేకాట ఆడుచున్నారనే సమాచారం పై దాడి చేసి 6 గురుని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 3800 రూపాయల నగదు, ఒక కారు, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్, ఆరు సెల్ ఫోన్లు, 104 ప్లేయింగ్ కార్డులు, గ్రౌండ్ న్యూస్ పేపర్ షీట్ ను స్వాధీన పర్చుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

బిజెవైఎమ్ యూనిటీ యాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 23.(నినాదం): సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతిని పురస్కరించుకొని, 100 మంది బీజేవైఎం నాయకులు గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వరకు చేపడుతున్న "%ఖ్ఖుతీఖ్ఖుతీ% ఏ150 యూనిటీ యాత్ర" జాతీయ యాత్రను ఈ రోజు హైదరాబాద్ లో ప్రారంభమైన యాత్ర ఆదివారం సాయంత్రం నిర్మల్ చేరుకుంది, ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ నిర్మల్ లో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బి జె వై ఎమ్ నాయకులను అభినందించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ చరిత్రను స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ,సీనియర్ నాయకులు మేడిసేమ్మే రాజు, ఆకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కరిపె విలాస్, యాతలం చిన్నారెడ్డి, నల్లా రవీందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేవైఏం జిల్లా

అధ్యక్షులు ఒడిసెల అర్జున్, కుమ్మరి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి,నాయకులు గిల్లి విజయ్, భరత్, సాత్విక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థిని

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కాగజ్ నగర్ నవంబర్ 23(నినాదం) : కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మ జ్యోతి బాపులే పాఠశాల లో జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు సమాజం లో జరుగుతున్నా వాటి మీదకళాబృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ప్రమాదాలు, బాల్యవివాహాలు, రోడ్డు భద్రత, మహిళల రక్షణ, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ నంబర్లు (1930, 100, 1098) వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ సమగ్ర సమాధానాలు ఇస్తూయువతలో క్రమశిక్షణ నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో,కళాబృంద సభ్యులు రోహిత్ రాంచందర్ శ్రీనివాస్ చంద్రశేఖర్ రజిత సంఘవి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రధమ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్..

జమ్మికుంట, నవంబర్ 23(నినాదం) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొన్నగంటి బుచ్చయ్య పటేల్ ప్రధమ వర్ధంతి వేడుకకు హాజరై ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి మల్లయ్య సహోదరుడు బుచ్చయ్య పటేల్ ప్రధమ వర్ధంతి వేడుక ను ఆదివారం వారి స్వగృహంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరై ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ బాబు కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. అనంతరం వారు మాట్లాడుతూ బుచ్చయ్య పట్టేది మృతి చెంది సంవత్సరం అయినప్పటికీ మన మధ్యలో ఉన్నట్టుగా ఉన్నారని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దేశాన్ని కోటి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెం సారంగపాణి మొలుగూరి సదయ్యమాజీ కౌన్సిలర్లు దేశిని సదానందం బొంగోని వీరన్న గౌడ్ పొన్నగంటి సారంగం కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న మైనార్టీ నాయకులు మహ్మద్ సజ్జు నాయకులు పొన్నగంటి రవి బుల్లి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎటకేలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఖరారు..

గత రెండు సంవత్సరాల నుంచి గ్రామాల వారిగాఎదురుచూస్తున్న ఆశావాహుల ఆశలు ఆవిరి అయిపోయాయి

మునుగోడు నవంబర్ 23 (నినాదం) పెదకేలకు స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. గత రెండు సంవత్సరాల నుంచి గ్రామాల వారిగా ఎదురుచూస్తున్న ఆశావాహుల ఆశలు ఆవిరైపోయాయి. కొన్ని గ్రామాలలో అనుకున్న రిజర్వేషన్లు రాకపోవడంతో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. మునుగోడు మండలానికి సంబంధించి సర్పంచుల రిజర్వేషన్లు చండూరు ఆర్డీవో శ్రీదేవి ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ప్రక్రియ జరగగా, వార్డు మెంబర్లు మండల ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. మునుగోడు మండలానికి సంబంధించి 28 సర్పంచ్ స్థానాలు ఉన్నాయి ఆ సర్పంచుల

స్థానాల వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్సీ 6, బీసీ 8 ,జనరల్ 14, ఎస్సీ మహిళ లు 1. జమస్తాన్ పల్లి, 2. కల్వకుంట్ల 3. కొంపెల్లి. ఎస్సీ జనరల్ 1. కొరటికల్ 2. చీకటి మామిడి 3. కచలపురం బీసీ మహిళలు 1. రత్తిపల్లి 2. పలివేల 3. ఊకోండి 4. మునుగోడు బీసీ జనరల్ 1. బీరెల్లి గూడెం 2. కాశవారి గూడెం 3. దుబ్బ గాల్వ 4. చల్మెడ జనరల్ మహిళలు 1. జక్కల వారి గూడెం 2. ఎలుగల గూడెం 3. రావి గూడెం 4. గుండ్లోరి గూడెం 5. పులిపల్పుల 6. సింగారం 7. కలవలపల్లి జనరల్ స్థానాలు 1. కోతులారం 2. గంగూరి గూడెం 3. సొల్లేడు 4. సోలిపురం 5. ఇప్పర్తి 6. కిష్టాపురం 7. గూడపూర్

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థిని

సుల్తానాబాద్,నవంబర్ 23(నినాదం): సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పా ఠశాలలో 10 వ తరగతి చదువుతున్న శ్వేత శ్రీ 69 వ రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలికల విభాగంలో పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉ పాధ్యాయుడు సత్యం తెలిపారు. ఇటీవల మెట్పె ల్లి మండలం వెల్లుల్లలో జరిగిన ఉమ్మడి కరీంనగ ర్ జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరి చి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు, ఈ నెల 23 నుం చి 25 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగ నున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిప ల్ కృష్ణప్రియ శ్వేత శ్రీని అభినందిస్తూ భవిష్యత్తు లో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉ పాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యా ర్థిని పాల్గొన్నారు.

అసలు పరీక్ష అంటే ఇదే !

ఓ వైపు పరీక్షలు... మరో వైపు దుర్గంధం

నైట్ కాలేజీ గ్రౌండ్లో దేవస్థాన చెత్త డంపింగ్

ధర్మపురి,నినాదం ప్రతినిధి : శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలకు నవంబర్ 13 వ తేదీ నుండి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఐతే ధర్మపురి లోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల విదార్థులకు గోదావరి తీరం లో గల శ్రీ లక్ష్మీనరసింహ సంస్కృతాంధ్ర కళాశాల (నైట్ కాలేజీ) లో పరీక్ష కేంద్రం ను యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారు.పరీక్షల షెడ్యూల్ అనుసరించి విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు. కళాశాల కు చెందిన మైదానం గోదావరి ఒడ్డు వరకు విస్తరించి ఉండటం తో ప్రతి రోజు దేవస్థాన లో జమ అయిన చెత్త ను సిబ్బంది గోదావరి తీరం లోని కళాశాల మైదానం లో డంప్ చేస్తున్నారు. అన్నదానం లో మిగిలిన పదార్థాలు, ఇతర వ్యర్థాలు అన్ని ఒకే చోట డంప్ చేయటం వలన వాటిని తినుటకు పందులు కుక్కలు రావటం తో పాటు తీవ్ర దుర్గంధం వ్యాప్తిచెందుతోంది. పరీక్షల సమయం కావటం దాదాపు 250 కి పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ వ్యర్థాల ద్వారా వచ్చే వాసన తో తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారు. అసలే పరీక్షల సమయం అంటే ఈ వాసన భరించడం మరో పరీక్షగా మారిందని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత మున్సిపాలిటీ అధికారులు, దేవస్థాన అధికారులు తగిన చర్యలు తీసుకొని పరీక్ష రాసే అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

జే ఏ సి ఆధ్వర్యంలో రాజ్యాంగ సదస్సు

భీమదేవరపల్లి నవంబర్ 23 (నినాదం) : భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో నేడు ముల్కనూర్‌లోని వెంకట సాయి గార్డెన్స్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాజ్యాంగ సదస్సు నిర్వహిస్తున్నట్లు జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగ విశిష్టత, ప్రాథమిక హక్కులు, విధులు, రాజ్యాంగ సభలపై ఈ సదస్సులో చర్చించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా డాక్టర్ సుదర్శన్, లా కళాశాల ప్రిన్సిపాల్, కేయూ టీవీ రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య పాల్గొననున్నారని తెలిపారు.భారత పౌరులుగా ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన అవసరమని గుర్తుచేస్తూ ప్రజాస్వామిక వాదులు, దళిత%-%బహుజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ ముఖ్యులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై సదస్సును విజయవంతం చేయాలని కవ్వ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.